www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -162 శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## భవిష్యత్ కు అనుగుణంగా

# రైల్వే ప్రాజెక్టులు

**రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి**

**రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి**

**కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం**

**పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు**

**శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్**





హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో...

## గొర్రెల స్కామ్ కేసులో

# ఈడి దూకుడు

- **విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**
- **కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**




హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. మిగతా 2లో...

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు

# నిర్దిష్ట గడవు

**కేసులో ముగిసిన విచారణ..**

**తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ,: **సెప్టెంబర్ 11ప్రజావినికిడి,** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. మిగతా 2లో...

## గ్రూప్-1పై సవాల్ చేయనున్న టిజి పిఎస్‌సి




## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

**ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక**

**పర్యావరణ పరిరక్షణ కృషి చేశారంటూ పురస్కారం**

**అమెరికాలోని న్యూయార్క్‌లో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం**

**ఈ నెల 24న 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్'లో పురస్కార ప్రదానం**

2లో.



# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం...

## తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో అరెస్టులు

**రసాయన ఆయుధాల తయారీలో**

**నిపుణులైన ఐదుగురు అరెస్ట్**

**అరెస్టయిన వారిలో తెలంగాణ వ్యక్తి కూడా**

**పాకిస్థాన్ నుంచి హ్యాండ్లర్ల ఆదేశాలు**

**'ఖిలాఫత్' మోడల్‌తో యువతను ఆకర్షిస్తున్న ముఠా**

హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,** దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఐసిస్ ఉగ్రవాద సంస్థ పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. రసాయన ఆయుధాల తయారీలో నైపుణ్యం కలిగిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశాయి. మిగతా 2లో...



## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**

**సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం**



2లో.

## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

**విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం**

**అడవుల రక్షణ కోసంఎందరో ప్రాణత్యాగం**

**అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ**



2లో.

## యూరియా కృత్రిమ కొరతకు

# కాంగ్రెస్ కారణం

**జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా**

**నియామకాలు నిల్**

**మీడియాతో బిజెపి అధ్యక్షుడు**

**రామచంద్రరావు**

హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. మిగతా 2లో...



## సోనియాకి దిల్లీ కోర్టులో ఊరట

**ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత**

న్యూఢిలీ**సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మిగతా 2లో...



# భవిష్యత్ కు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులు

(మొదటి పేజి తరువాయి)

గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు- చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ- ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్- కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు- గద్వాల- డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

(మొదటి పేజి తరువాయి)

ఆటోమెటిక్గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదే రోజు 1730 వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయి తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు- రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేసారని మంత్రి తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వన సంపద సంరక్షణ కొరకు జీవితములను త్యాగము చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటు-న్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరము నుండి ఇప్పటివరకు 22మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరములకు పాల్పడిన నేరస్తులను పట్టు-కొనుటలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినారని ఈ సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు. అదేవిదంగా అడవులు మరియు వన్య ప్రాణులను రక్షించటంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషి చేసి అటవీ రక్షణలో భాగంగా 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు అలాగే మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10375 అటవీ భూ ఆక్రమణ కేసులను కూడా పెద్దసంఖ్యలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025 సంవత్సరంలో రూ. 149.66 కోట్ల కలపకు గాను 96813 కేసులు నమోదు చేసి రూ.లు 51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 18002 వాహనములను కూడా స్వాధీనపరచుకోవడం జరిగిందని అన్నారు. నేరస్తులు తెలియని కేసులు 29858 (÷ఖఉక్ష) నమోదు చేసి రూ. లు 67.13 కోట్ల విలువ కలిగిన టేకు మరియు మారు జాతి కలపను స్వాధీనపర్చుకొని జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిదంగా అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రజల భాగస్వామ్యముతో ఎన్నో పథకాలను మరియు చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 174 బేస్ క్యాంపులు, 62 చెక్ పోస్టులను ఏర్పాటు- చేయడము జరిగినదని పేర్కొన్నారు.

అడవి సరిహద్దుల నిర్వహణకు పశువులు అడవిలో చొరబడకుండా నియంత్రించే కాలువలు నిర్మించడం, ??సాయుధ పోలీసు దళాలు కలప అక్రమ రవాణా అరికట్టడానికి తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. పి. డి. యాక్ట్ మేరకు టేకు అక్రమ రవాణాదారులను కూడా అరెస్టు చేయడం జరుగుతున్నదని, అటవీ శాఖ సిబ్బంది పోలీసు అధికారుల సాయముతో ఇపటివరకు (5) కేసులు నమోదు చేశామని అన్నారు. అటవీ శాఖ సిబ్బందిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నేరస్తులకు కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. అదేవిదంగా అటవీ సంరక్షణ బలోపేతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 2118 వాహనాలు, (2008 మోటారు సైకిళ్ళు, ఎఫ్.బి.ఓ నుండి డి.ఆర్.ఓ వరకు, (110) మహీంద్ర తార్ జీపులు అటవీ క్షేత్రాధికారులకు అందించామని స్పష్టం చేశారు. ప్రభుత్వం 2022 సంవత్సరంలో (1516) రిక్రూట్మెంట్ కొరకు అనుమతి ఇచ్చిందని, అందులో భాగంగా (1393) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (15) మంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, (18) మంది ఏసిఎఫ్ ఇతర పోస్టులు రిక్రూట్మెంట్ పక్రియలోఉన్నాయని పేర్కొన్నారు. అడవుల రక్షణ మరియు స్మగ్లింగ్ కార్యకలాపాలను అరికట్టడం కోసం అనేక సమగ్ర చర్యలు ప్రారంభించబడ్డాయని అలాగే వన్యప్రాణుల ఆవాసాలను మెరుగుపరచడానికి పలు కార్యక్రమాలు చేపట్ట ఉన్నట్లు- మంత్రి పేర్కొన్నారు.

అటవీ అమరవీరుల దినోత్సవం' సందర్భంగా అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలుపుతూ మృతుల కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి అమరుల స్తూపం వద్ద ఈ సందర్భంగా అమూల్యమైన నివాళులు అర్పించారు. అంతకుముందు అమరుల స్తూపం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి స్వీకరించారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీమ్ అహ్మద్, పిసిసిఎఫ్ హెడ్ సువర్ణ, పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్ ఏలు సింగ్ మేరు, సి సి ఎఫ్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ విభాగాల అధికారులు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఫారెస్ట్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తూ.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల్లోకి భారీగా వదర నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్నగర్లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

(మొదటి పేజి తరువాయి)

బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్లు, పాస్బుక్లు స్వాధీనం చేసుకున్నారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

(మొదటి పేజి తరువాయి)

కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్రావు కోరారు.

# కేటీఆర్కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణకు కేటీఆర్ కృషి చేశారంటూ, ఆయనను 'గ్రీన్ లీడర్షిప్ అవార్డు 2025'కు ఎంపిక చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన అక్కడ నిర్వహించనున్న 9వ 'ఎన్వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్' వేదికగా కేటీఆర్కు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ, హరిత విధానాల అమలులో కేటీఆర్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చొరవ చూపారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పురస్కారం కేటీఆర్కు వ్యక్తిగతంగానే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన ప్రయత్నాలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం..

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఝార?ండ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో నిర్వహించిన సంయుక్త ఆపరేషన్లో ఈ స్లీపర్ సెల్ గుట్టు రట్టయింది. ఈ ముఠా పాకిస్థాన్ లోని తమ హ్యాండ్లర్ల నుంచి ఆదేశాలు అందుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. అధికార వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఉగ్రవాద ముఠా 'ఖిలాఫత్' నమూనాను అనుసరిస్తోంది. ఒక ప్రాంతాన్ని ఆక్రమించుకుని, అక్కడి నుంచి జిహాద్ కార్యకలాపాలు సాగించడమే ఈ మోడల్ ఉద్దేశం. యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడం, బాంబులు తయారుచేయడం, ఆయుధాలు సమకూర్చుకోవడం వంటి పనులను ఈ ముఠా సభ్యులు చూసుకుంటున్నారని తెలిసింది. అరెస్టయిన వారిలో ఇద్దరిని ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లో అదుపులోకి తీసుకున్నారు. ముంబైకి చెందిన అఫ్తాబ్, అబు సుఫియాన్గా వీరిని గుర్తించారు. మధ్యప్రదేశ్లోని రాజ్గఢ్లో కమ్రాన్ ఖురేషిని, తెలంగాణలో హుజైఫ్ యెమెన్ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా నాయకుడిగా భావిస్తున్న అషార్ డానిష్ను ఝార?ండ్లోని రాంచీలో పట్టుకున్నారు. ఇంగ్లీష్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన డానిష్... 'గజ్వా' అనే కోడ్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఈ ఏడాది జనవరిలో రాంచీకి వచ్చిన అతను, ఒక లాడ్జిలో విద్యార్థి ముసుగులో తలదాచుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అనుమానితుల నుంచి భారీ ఎత్తున రసాయనాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్, సల్ఫర్ పౌడర్ వంటి ప్రమాదకర రసాయనాలతో పాటు ఒక పిస్టల్, ల్యాప్టాప్, మొబైల్ ఫోన్, బేరింగులు, డిజిటల్ పరికరాలు వారి వద్ద లభించాయి. డానిష్కు రసాయన ఆయుధాల తయారీలో ప్రత్యేక నైపుణ్యం ఉందని, వీరంతా ఏదో ఒక భారీ దాడికి ప్రణాళిక రచించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ లోని హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# గ్రూప్-1పై సవాల్ చేయనున్న టిజి పిఎస్సి

హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**గ్రూప్-1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు తీర్పుపై అప్పీల్కు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్లో సవాల్ చేయనున్నట్లు- తెలుస్తోంది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు- సమాచారం. రీవాల్యుయేషన్ చేస్తే టెక్నికల్ సమస్యలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సింగల్ బెంచ్ తీర్పు కాపీపై లీగల్ టీ-మ్ గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తోంది. గ్రూప్-1 నియామకాల్లో లోపాలు లేవని ÷ఉఏ÷ూఈ వాదించడానికి సిద్ధం అయ్యింది.

# సోనియాకి ఢిల్లీ కోర్టులో ఊరట


(మొదటి పేజి తరువాయి)

1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు- సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల పక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్దారు వికాస్ త్రిపాఠి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్పై వాదన వినిపించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

## శ్రీశైలం మల్లన్న స్వామిని దర్శించుకున్న కాకి నరసింహ ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు





**ప్రజావినికిడి,(కందుకూరు):** మండలం మీర్కాన్ పేట గ్రామం శ్రీశైలం పుణ్యక్షేత్రం ను దర్శించుకున్న కాకి నరసింహ ముదిరాజ్ దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలో శ్రీశైలం క్షేత్రానికి ఐదు ఆరు సార్లు వచ్చి శ్రీశైలం మల్లన్న స్వామి దర్శించుకుని ఆ స్వామి ఆశీస్సులతో మా కుటుంబం చల్లగా ఉంటుందన్నారు పాతాళ గంగలో స్నానం చేసి మల్లన్న స్వామికి ప్రత్యేక పూజ నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక కుటుంబం గ్రామ ప్రజలందరూ రైతులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నానని తెలిపారు స్వామివారిని దర్శించుకోవడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందని కోరుకున్న కోరికలు తీర్చే ఈ శ్రీశైలం మల్లన్న స్వామి అందర్నీ చల్లగా చూస్తాడని అక్కడ ఉన్న శ్రీశైల డ్యామ్ పాతాళగంగా సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకి సంతోష్ కుమార్, ఆలూరు జంగయ్య,ఢిల్లీ కృష్ణ,నరేష్, శ్రీను,నవీన్,రాజు, శ్రీకాంత్,చింటూ,గణేష్,టెంట్ హౌస్ కృష్ణ శ్రీశైలంలో మల్లన్న స్వామి దర్శించుకున్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ప్రజావినికిడి, (శంషాబాద్): సెప్టెంబర్ 11,** ఈనెల 26వ తేదీన కందుకూరులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జరగనున్నాయి. మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే చేతులమీదుగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రం విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అలమనేటి గోపాల్,ఇలిటం బుచ్చన్న,ఉపాధ్యక్షులు ఇలిటం ప్రభాకర్,
మాజీ అధ్యక్షులు కలాల్ సుదర్శన్, సలహాదారు కోళ్ల యాదయ్య,ప్రచార కార్యదర్శి ఆర్. జ్ఞానేశ్వర్,సహాయ కార్యదర్శులు పి. యాదగిరి,మద్దూరు శ్రీనివాస్,సతీష్ బాబు, ఎం.శ్రీనివాస్,పి.విక్రమ్ కుమార్, విజయ్,సుధీర్ కుమార్,అనిల్ కూమార్,పి.శ్రీకాంత్ గౌడ్,శ్రీనివాస్ జి తదితరులు పాల్గొన్నారు.

## చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ని అభినందించిన కేఎల్ఆర్ & డి.బి.ఆర్

**ప్రజావినికిడి,(మహేశ్వరం): ప్రతినిధి,సెప్టెంబర్11,**
ఆర్కే పురం డివిజన్ పరిధిలోని మార్గదర్శి కాలనీ కమ్యూనిటీ హాల్,టెలిఫోన్ కాలనీ పార్కులో వాకర్స్, సీనియర్ సిటిజన్స్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి తమ స్వంత నిధులతో కట్టించిన వాష్ రూమ్స్ బిను ప్రారంభించిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సభ్యులు కిచెన్న లక్ష్మా రెడ్డి(కెఎల్ ఆర్)టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి(డిబిఆర్)ఈ సందర్భంగా వారివురు మధుర ఉపేందర్ రెడ్డి ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించేవాడు నాయకుడు అవుతాడు. సేవకుడే నాయకుడు అవుతాడు రాబోయే రోజులలో మరింత విస్తృతస్థాయిలో సేవ చేయడానికి ఉపేందర్ రెడ్డి,కి అవకాశం ఇయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఆర్కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూధన్ రావు, నల్లెంకి ధనరాజ్ గౌడ్, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయం ఛైర్మెన్ కుంచారపు సురేంద్ర కుమార్,కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు ఎలిమినేటి సంజీవరెడ్డి, టి.రమణయ్య,జి.వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు యస్. రాములు గౌడ్, మధుసూదన్,యన్. శివలింగం గౌడ్, రామ్మూర్తి,వరాల పుష్పలత మోహన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బి.మధుసూదన్, వాసు,యన్. సాంబశివరావు,పున్న కృష్ణయ్య,ఏ. బాలరాజ్,మోహన్ రెడ్డి,మొగిళ్ళగొని వెంకటేష్ యాదవ్, పాము యాదగిరి, సుధాకర్ రెడ్డి,నవనీత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దవూర సైదులు,యాదవ రెడ్డి, ముప్పిడి లింగా స్వామి గౌడ్,దుబ్బాక శేఖర్, అక్బర్,డక్కియార్ నాయక్,కళ్యాణ్, సురేందర్ రెడ్డి, బొడ్డుపల్లి మహేందర్, షేక్ నాభి,శ్రీశైలం, శ్రీధర్,పటేల్,మామిడి రామకృష్ణ గౌడ్,పాషా, శ్రవణ్,షఫీ,పగడాల ఎల్లన్న,అశోక్, సమ్మద్,రాజు, బొడ్డుపల్లి నాగేష్, రఘు,టైగర్ శివ,జిల్లా జగన్నాథం,శ్యామ్ సుందర్ గౌడ్,రేణుక, కవిత,సంతోష,లక్ష్మీ సీనియర్ సిటిజన్స్ మహిళా సంఘాల నాయకులు కాలనీ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపేట డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు సంగ్రామ్ జన్మదిన వేడుకలు





**ప్రజావినికిడి,(కొత్తపేట):ప్రతినిధి,**
కొత్తపేట డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు సంగ్రామ్ జన్మదిన వేడుకలు,బుధవారం నాడు తన నివాసంలో ఎంతో,అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా,కొత్తపేట కార్పొరేటర్,నాయకోటి పవన్ కుమార్,హాజరై సంగ్రామ్ తో,కేక్ కట్ చేయించి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం సంగ్రామ్ మాట్లాడుతూ,నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జగ్గారెడ్డి,వగ్గుల సుందర్ నారాయణ,ఠాగూర్ రాజ్ కుమార్ ఠాగూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్,సత్య నారాయణ,సాయి, రింకు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కులగణనలో దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ సీతక్క, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు.







బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసిల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి పిసిసి నేత మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించాం ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని ఈ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించారు.

# ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్ ప్రారంభం

### టెలికాలర్ గా ప్రజల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,

### టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఫోన్ 1800 599 5991

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
**కాల్ సెంటర్ ప్రారంభోత్సవం తర్వాత రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజలకు మధ్య జరిగిన సంభాషణ..**
హలో నేను హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని మాట్లాడుతున్నాను.. మీరు ఎక్కడినుంచి మాట్లాడుతున్నారు? మీ సమస్య ఏమిటి ? చెప్పండి.
**ఫోన్ చేసిన వ్యక్తి :-** సర్ మాది వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం.. బేస్ మెంట్ వరకు మా ఇల్లు పూర్తి అయ్యింది. ఇంకా బిల్లు రాలేదు..
**మంత్రి:-** బేస్మెంట్ పూర్తయి ఎన్నిరోజులు అవుతుంది..మీరు బేస్ మెంట్ పూర్తయిన ఫోటో అప్ లోడ్ చేశారా?
**ఫోన్ చేసిన వ్యక్తి :-** చేశాము సార్,
**మంత్రి:-** మీ ఆధార్ నెంబర్ చెప్పండి..(మంత్రి స్వయంగా ఆధార్ నెంబరును కంప్యూటర్ లో ఎంట్రీ చేసి వివరాలు పరిశీలించారు. మీ బిల్లు ఇఇ గారి వద్ద ఉంది. వచ్చే సోమవారం నాడు మీకు లక్ష రూపాయల బిల్లు మీ బ్యాంకు అకౌంట్ లో జమ అవుతుంది. మీ ఊరిలో ఎన్నిఇండ్లు మంజూరయ్యాయి. ఇండ్ల నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయి. ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉన్నారా? అని పలు వివరాలను ఫోన్ చేసిన వ్యక్తిని అడిగి తెలుసుకున్నారు.
ఆ తర్వాత...మరో ఫోన్ కాల్ మాకు హైదరాబాద్ లో ఇండ్లు ఎప్పుడు ఇస్తున్నారు. మాకు వెరిఫికేషన్ కూడా అయిపోయింది.. అని ఫోన్ చేసిన వ్యక్తి అడగడంతో మంత్రి నేను మీ హౌసింగ్ శాఖ మంత్రినే మాట్లాడుతున్నాను, ఇప్పుడే కొద్ది సేపటి క్రితం ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్ ను ప్రారంభించాను. ప్రజల నుంచి వస్తున్న ఫోన్ కాల్స్కు నేను స్వయంగా అటెండ్



అవుతున్నాను అని చెబుతూ హైదరాబాద్ లో నివాస స్థలాల కొరత కారణంగా కొంత ఆలస్యమైంది..త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం కనుగొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని హామీ ఇచ్చారు.

**కాల్ సెంటర్ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు, సందేహాల నివృత్తి కోసం హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలోఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ను,హెల్ప్ డెస్క్ ను గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫోన్ నెం. 1800 599 5991ను ఆవిష్కరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ,ఈ కాల్ సెంటర్ ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటలవరకు పనిచేస్తుందని ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించడంతోపాటు, వాటిని పరిష్కరించడంలో చొరవ చూపడానికి ఈ కాల్ సెంటర్ ను వినియోగించుకోవచ్చునన్నారు. లబ్ధిదారుల ఫోన్ నెంబరు,ఆధార్ నెంబరు ఆధారంగా వివరాలను



పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారని నిర్ణీత గడువులోగా బిల్లులు జమ కాకపోవడం, ఎక్కడైనా ఎవరైనా సిబ్బంది ఫోటోలను అప్ లోడ్ చేయడంలో ఆలస్యం చేయడం, ఇతర సాంకేతిక సమస్యలు,అవినీతి ఆరోపణలు తదితర అంశాలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి,వాటిని సంబంధిత అధికారుల వద్దకు తీసుకెళ్లి చర్యలు తీసుకుని లబ్ధిదారులకు కూడా ఆ వివరాలను తెలియచేస్తారని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ,పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని,ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా మంచి ఫలితాలు సాధించామని, కృత్రిమ మేధ (ఎఐ) ను కూడా విరివిగా వాడుతున్నామని,ఈ కాల్ సెంటర్ ద్వారా లబ్ధిదారులకు మరింత చేరువ అవుతున్నామని మంత్రిగారు పేర్కొన్నారు. అవినీతికి ఎటువంటి ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం 5 లక్షల రూపాయల సబ్సిడీతో పేదలకు ఇండ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోందని తెలిపారు.

## ఆహారాన్ని పంపిణీ చేసిన ఎస్ఎం హుస్సేనీ



**ప్రజావినికిడి, (నాంపల్లి):** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. ఎం. హుస్సైనీ (ముజీబ్) ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులకు ప్రతి వారంలాగే ఈ రోజు కూడా ఆహారాన్ని పంపిణీ చేశారు. తన తల్లిదండ్రులైన ఆసదుద్దీన్, అన్వరున్నీసా స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ట్రస్ట్ ద్వారా ఆయన నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడమే మానవత్వమని,ఈ సేవ ద్వారా తాను ఆశీర్వదించబడినట్లు భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని,ఈ కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని ఆయన అన్నారు. రోగులు,వారి బంధువులకు భోజనం అందించే కార్యక్రమం ద్వారా వారికి కొంత ఊరట కలుగుతుందని,ఇది తన మనసుకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షుడు కే ఆర్ రాజ్ కుమార్,జాయింట్ కార్యదర్శి ఖలీద్ అహ్మద్,యూనియన్ కార్యవర్గ సభ్యులు, ముఖీమ్ ఖురేషి,వైదిక్ శస్త్ర,శ్రీధర్,క్రీడా కార్యదర్శి బోలిగిద్ద శంకర్,నాలుగవ తరగతి ఉద్యోగుల నగర శాఖ కార్యదర్శి అతీక్ పాషా, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి.శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, ఈ.ఎన్.టీ రాజు, ముస్తఫా,వహీద్, హబీబ్ చావుష్, సోఫియాన్వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ప్రసాద్ ఫిలిం ల్యాబ్ లో రజాకార్ సినిమా ప్రత్యేక ప్రదర్శన





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

తెలంగాణ విమోచన దినోత్సవం (17వ సెప్టెంబర్) సందర్భంగా హైదరాబాద్ బంజారా హిల్స్‌లోని సినిమా నిర్మాత గూడూరు నారాయణ్ రెడ్డి సహకారంతో "రజాకార్" ప్రత్యేక ప్రదర్శన ఘనంగా జరిగింది..ఈ ప్రత్యేక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు,కమిటీ ఛైర్మెన్,ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి,గౌరవ అతిథులుగా ఎంపీ విశ్వేశ్వరరెడ్డి,ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి,పాల్వాయి హరీష్, వెంకట్రామరెడ్డి,ఎమ్మెల్సీ కోమరయ్య,కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.అనేక పార్టీ నాయకులు, మేధావులు, విమోచన కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, పాతూరి కర్ణ,దివాకర్,సినీ నటి శ్రీమతి జీవిత రాజశేఖర్,సినీ చాంబర్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విమోచన దినోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమం విజయవంతంగా జరిగిన సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.రజాకార్ సినిమా తెలంగాణ విమోచన గాథను నేటి తరానికి చేరువ చేసిందిఅని కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ పథకంలో
# అర్హులెవరు? పెత్తనం ఎవరిది?

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్**

**స్థానిక లీడర్ల ఆధిపత్యంతో అర్హులకి దక్కని లబ్ధి**

**పేదల హక్కు తిరిగి సాధించాలంటే ఎంపిక విధానాన్ని పునఃనిర్వచించాలి**

**నిజమైన లబ్దిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి.**

**ఇందిరమ్మ పథకంలో ఎంపికలో పారదర్శకత లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం..**



**ప్రజావినికిడి,(జిల్లేడు):సెప్టెంబర్ 11,**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల కలలకి రూపం ఇవ్వాల్సింది.కానీ కొన్ని ప్రాంతాల్లో ఈ పథకం ఆశించిన విధంగా అమలవడం లేదని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.అర్హులైన పేదవాడికోసం అందించాల్సిన ఇళ్లు%ౌ%నియోజకవర్గంలో స్థానిక నాయకులు,సీనియర్ లీడర్ల ఆధిపత్యానికి బలైపోతున్నాయని వాస్తవాలు బయటపడుతున్నాయి.ఈ పథకం ద్వారా వాస్తవమైన గృహరహితులకు ఇంటి కల నెరవేర్చాలన్న ఉద్దేశం ఉన్నా, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకుండా పలుచోట్ల పైరవీలు, పరిచయాలు, రాజకీయ సమీకరణాలు ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది.దీంతో అర్హత ఉన్న వారు కోలుకోలేని అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారు.అర్హత ఉన్నా పత్రాలు సమర్పించినా..మా పేర్లు లిస్ట్‌లో రావడం లేదు.కానీ అర్హత లేని వాళ్ల పేర్లు ఎలా వచ్చాయి? అంటూ పలువురు నిరాశ చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీనిపై పలు రాజకీయ విశ్లేషకులు స్పందిస్తూ..ఇందిరమ్మ పథకం నైతిక బాధ్యతతో అమలవ్వాలి. స్థానిక నేతల హస్తక్షేపం తప్పనిసరిగా నియంత్రించాలి.అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సమగ్ర పరిశీలన జరిపి పునర్విమర్శించాలని సూచిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ప్రభుత్వానికి కలెక్టర్లు, తహసీల్దార్లు,గ్రామ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా అర్హత ఉన్న గృహరహిత పేదవారిని గుర్తించి,వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది పేదల పథకం.ఇది రాజకీయంగా కాకుండా మానవతా దృష్టితో అమలవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పైరవీలకు తావు లేకుండా,రాజకీయ ఒత్తిళ్లు లేకుండా నిఖార్సైన అర్హత ఆధారిత విధానంతో ఇళ్లను కేటాయిస్తేనే ఇందిరమ్మ పథకం ఆత్మ సార్థకమవుతుందని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులకు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లో ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి నమ్మే ప్రసక్తిలో లేరని ఆకాష్ నాయక్ తెలియజేశారు.

# అభివృద్ధి పేరుతో దోపిడీ వ్యవస్థ తప్ప మరొకటి లేదు

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**ప్రజా సంపదపై ఫిర్యాదులు చేసినా పట్టించుకునే వారే కరువయ్యారు**

**పాలకులారా,నాయకులారా ఇకనైనా మారండి**

**రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై తీవ్ర అభ్యంతరం**

**భవిష్యత్తు తరాలకు భూములు కొంటే,మరి రాబోవు తరాలకు ఎలా..?**

**నేపాల్ కు పట్టిన గతే భవిష్యత్తులో మనకు పడుతుంది**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**

,తెలంగాణ రాష్ట్రంలో ఎందరో మహానుభావులు సాయుధ పోరాటమే సరైన పంథాగా ఎంచుకొని భూమికోసం భుక్తి కోసం మాతృదేశ విముక్తి కోసం వినోదభావే లాంటి మహానుభావులు భూదాన ఉద్యమాలు నిర్వహించిన తెలంగాణ గడ్డపై ఇప్పుడు విచ్చలవిడిగా విశృంకళంగా భవిష్యత్తు తరాలకు భూమి లేకుండా చేస్తున్న బడా బాబుల నిర్వాకంపై షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు మండిపడ్డారు.గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వాలు అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజాసంపద

నిర్వీర్యమైందన్నారు.భూదాన ఉద్యమం సందర్భంగా ఆనాడు జరిగిన మహా ఉద్యమం నేడు లక్ష్యం నీరుగారి పోతుందని ఎన్నో భూములు అధికారుల పాలకుల దాహంతో మాయమైపోతున్నాయని అన్నారు.భవిష్యత్తు తరాల కోసం భూములను మొత్తం వ్యాపారమయంగా చేస్తే రాబోయే తరాలకు ఏం మిగులుతుందని అదేవిధంగా ప్రతి భూమిని ఇంటి స్థలంగా మార్చితే పచ్చని నేలల్లో పంటలు ఎలా పండుతాయని బక్కని ప్రశ్నించారు.లక్ష్యం కోసం ఏర్పాటుచేసిన భూదాన ఉద్యమ భూములు అసైన్డ్ భూములు ఇతరత్రా ప్రజా భూముల విషయంలో కూడా అధికారులు పాలకులు నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో వాటి రూపురేఖలు మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.వినోభ బావే,బూర్గుల రామకృష్ణారావు, లంకాల నారాయణరెడ్డి,ఎదిర రామచంద్రారెడ్డి ఇలాంటివారు భూదాన ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించారని 10,000 ఎకరాలను సముపార్జించి వాటిని నిరుపేదలకు పంచారని అలా పంచిన భూముల్లో భూదాన్ పోచంపల్లి గ్రామం ఆ పేరుపై వెలసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక గత పాలకుల నిర్లక్ష్యంతో ధరణి పేరిట ఎన్నో భూములకు రెక్కలు వచ్చి విచ్చలవిడిగా ఇతరులకు దారాదత్తమయ్యాయని చెప్పారు.దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారని మండిపడ్డారు.రియల్ ఎస్టేట్ మాయలో కూడా నేడు పచ్చని పొలాలు కాంక్రీట్ జంగల్ గా మారుతున్నాయని రాబోయే తరాలకు పర్యావరణం పంటలు ఏమవుతాయని ప్రశ్నించారు.పర్యావరణ విధ్వంసం పై ప్రశ్నించకుండా మౌనం వహిస్తే వినాశనం తప్పదని బక్కని నరసింహులు హెచ్చరించారు.నేపాల్ కు పట్టిన గతే మన రాష్ట్రానికి పట్టిన ఆశ్చర్యపోనవసరం లేదని అన్నారు.భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలే ఎదురు తిరిగే అవకాశాలు లేకపోలేదని ప్రజాస్వామ్యంలో ప్రకంపనలు రాక తప్పవని నేపాల్,శ్రీలంక,పాకిస్తాన్ లాంటి దేశాలు ఏమయ్యాయో గ్రహించాలని హితవు పలికారు.

**అడ్డగోలు సంపాదన వద్దు..**

బతకడానికి డబ్బులు సంపాదించుకుంటే చాలని వందల వేల ఎకరాలు సంపాదించి ప్రభుత్వ నిబంధనలకు పర్యావరణానికి విరుద్ధంగా వ్యవహరించవద్దని బక్కని నరసింహులు కోరారు.అడ్డగోలు సంపాదన మోజులో పడి భవిష్యత్తు తరాలను నాశనం చేయొద్దని ఆయన కోరారు. సంపాదనకు హద్దు లేకుండా చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అగ్రగామిగా ఉండాలని ప్రయత్నిస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ పచ్చని నేలల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పాపం ఊరికే పోదని ప్రకృతి అనేది ఒకటి ఉంటుందని అన్నారు. మన కుటుంబాలకు అవసరమైనంత మాత్రమే సంపాదించడం ధర్మం అని కొంతకన్నా ఎక్కువ సంపాదిస్తే అది అధర్మమవుతుందని దానివల్ల వినాశనం తప్పదని బక్కని నరసింహులు ఆధ్యాత్మిక ధోరణితో హెచ్చరించారు.తనది విమర్శ కాదని విజ్ఞప్తి అని మీడియా ముందు కోరారు.ఈ సృష్టిలో భగవంతుడు భూమిని ఎవరికి అమ్మలేదని అది ప్రకృతి సంపదని దానిని నాటి తరాల నుండి నేటి వరకు మానవుడు అక్రమంగా తమ పేర్లపై కబ్జాలు చేస్తూ వస్తున్నాడని బక్కని చెప్పడం విశేషం.ప్రకృతి సంపద ఎప్పటికీ మానవుడి పరం కాలేదని వినాశకాలే విపరీత బుద్ధి అని ఈ సందర్భంగా బక్కని చెప్పుకొచ్చారు.ఈ మీడియా సమావేశంలో మాజీ సింగిల్ విండో ఛైర్మన్ అనుమారీ వెంకటయ్య,సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగింది..

**ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తా..**

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన**

**చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత..**




**ప్రజావినికిడి, (శంషాబాద్):సెప్టెంబర్ 11**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందని చౌదరిగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమృత అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా అమృత పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు శంషాబాద్ మండలం నుండి ఐదుగురు ఎంపిక అయ్యారు.అందులో నుండి చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేయు అమృత ఎస్ జి టీ టీచరు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అమృత మాట్లాడుతూ,ఉత్తమ విద్యార్థుల తీర్చి దిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని సమాజంలో విద్యార్థులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. తనకు ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో దోమల నివారణకు నిరంతరం కృషి..

**కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**గురువారం రోజు హరిహర పురం కాప్రాయి చెరువు పరివాహక ప్రాంతాల్లో విపరీతమైన దోమలు పెరిగిపోవడంతో ఇబ్బందికరంగా ఉందని విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ దోమల నివారణకు చెరువులో దోమల నివారణ మందు డ్రోన్ సహాయంతో పిచికారి చేయించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,డివిజన్ పరిధిలో దోమలు పెడతా ఎక్కువగా ఉందని వర్షాకాలంలో దోమలు విపరీతంగా వృద్ధి చెందడంలో పాటు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు మరియు డ్రోన్ సహాయంతో హరిహరపురం కాప్రాయి చెరువులో దోమల నివారణ మందు పిచికారి చేయించడం జరిగిందని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమలను నివారించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ రవీందర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్,కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్,ఉపాధ్యక్షులు మురళీకృష్ణ,ఆలయ ట్రస్ట్ ఈ నారాయణరెడ్డి, ట్రెజరర్ రవీందర్ కుమార్,కాలనీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వి,కార్యవర్గ సభ్యులు సుధాకర్, కాలనీ సభ్యులు సత్యనారాయణ, రాములు,లక్ష్మణ్ రెడ్డి, రంగనాథ్ శానిటేషన్ %బూ% అజీమ్ ఉద్దీన్ జవాన్ యాదయ్య ఎస్ ఎఫ్ ఏ,పెంటమాలజీ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాదా బైనామాలకు మోక్షం

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాదా బైనామాలకు మోక్షం లభించిందని ఇది ఎంతోమందికి ఊరట చెందే అంశం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశం సందర్భంగా సాదాభాయినామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక పరిష్కారం మార్గం చూపిందని సంతోషం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా 9 లక్షల దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.2020 నాటికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాల అంశంతో ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.


ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# షాద్ నగర్ లో అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపన కొరకు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను ఆహ్వానించిన షాద్ నగర్ జేఏసీ నేతలు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి తొలి దశ తదనంతరం మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరులను ఎల్లప్పుడూ స్మరించుకునే విధంగా వారి జ్ఞాపకార్థం అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపనకు స్థానిక షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అదేవిధంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను జేఏసీ నేతలు ఆహ్వానించడం జరిగిందని,ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని అన్నారు.అలాగే అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించి,అట్టి స్తూపం యొక్క నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో నిర్మించబోయే అమరవీరుల స్థూపం చరిత్రలో నిలిచే విధంగా,ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా,తెలంగాణ సాధించడంలో అమరులైన వారినీ స్మరించుకునే విధంగా ఈ స్థూపం ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఏం.జనార్ధన్




మాట్లాడుతూ,ఈ వారంలోనే ఒక తేదీని ప్రకటిస్తామని, ఆరోజున అమరవీరుల స్థూప నిర్మాణానికి భూమి పూజ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ లు ముఖ్య అతిథులుగా వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్,జేఏసీ కన్వీనర్,గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గొర్ల రాము,అర్జునప్ప తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఉపాధి దిశగా నిలదొక్కుకునేందుకు సహకారం అందిస్తా..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**సయ్యద్ ఆలియా సుల్తానా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):సెప్టెంబర్ 11**,మహిళలు ఉపాధి దిశగా నిల తొక్కుకునేందుకు కావలసిన సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.సయ్యద్ ఆలియా సుల్తాన ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి కోర్సులలో శిక్షణ అందిస్తున్నారు. అంజుమన్ ఫంక్షన్ హాల్ లో నిర్వాహకురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో 300 మంది మహిళలు మహిళలకు స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ విచ్చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అక్కడ మైనారిటీ మహిళలకు బీద,పేద మహిళలకు కుట్టు శిక్షణ మరియు బ్యూటీ పార్లర్ కోర్సులలో 60 రోజులు శిక్షణ కొరకు కావలసిన సౌకర్యాలతో పాటు ట్రైనింగ్ సామాగ్రి టీచర్స్ శాలరీ తను తన తరపున మహిళా మణులకు అందిస్తానని హామీ ఇచ్చారు.దానితోపాటు అంజుమన్ ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులందరూ కలిసి అంజుమన్ ఫంక్షన్ హాల్ ను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు.ఇందులో ఎంఐఎం నేత గౌస్,మహమ్మద్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ బాబర్ అలీ ఖాన్,అగనూరు బస్వం,చల్లా శ్రీకాంత్ రెడ్డి,స్థానిక నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# ఎఫ్ సిఎన్ వృద్ధాశ్రమంలో హాజిపల్లి దస్తగిరి జన్మదిన వేడుకలు

## దస్తగిరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన హాజిపల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం దర్శన్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**డబ్బు ధర్పం హోదా ఇవేమీ అక్కర్లేకుండా,ఎదుటివారిని ప్రేమించడానికి, వారి బాగోగులు చూసుకోవడానికి మనలో కొద్దిపాటి మానవత్వం ఉంటే చాలు అని ఎందరో పెద్దలు చెబుతూ ఉంటారు.అలాంటి సంఘటనే ఇది.షాద్ నగర్ నియోజకవర్గంలోని హాజిపల్లి గ్రామానికి చెందిన వయోవృద్ధుడు దస్తగిరి చటాన్ పల్లి లోని ఎఫ్సీఎన్ వృద్ధాశ్రమంలో తన జీవితాన్ని కొనసాగిస్తున్నాడు.ఈరోజు అతని జన్మదినం కావడంతో హాజిపల్లి మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం దర్శన్ తనకున్న మానవతా హృదయంతో గ్రామంలో దస్తగిరికి రావాల్సిన వృద్ధాప్య పింఛన్ మూడు నెలల బకాయి డబ్బులను వసూలు చేసుకుని ఆ డబ్బులను తనతో పాటు తీసుకువెళ్లి ఎఫ్సీఎన్ వృద్ధాశ్రమంలో



ఉంటున్న దస్తగిరికి అందజేసి, గురువారం రోజు అతని జన్మదినం కావడంతో దస్తగిరికి శాలువా కప్పి సన్మానించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.దదస్తగిరికి జన్మదిన వేడుకలు జరపడం పట్ల వృద్ధాశ్రమంలోని తోటి వృద్ధులు కూడా ఎంతో సంతోషించారు.ఎఫ్ సి ఎన్ వృద్ధాశ్రమ నిర్వాహకులు కూడా మాజీ డిప్యూటీ సర్పంచ్ సింగారం దర్శన్



మానవతా దృక్పథానికి సంతోషించి దస్తగిరికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ సిఎన్ వృద్ధాశ్రమ నిర్వాహకులు, వృద్ధాశ్రమ తోటి వృద్ధులు కలిసి పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 13 న జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

**రాజీ మార్గమే.. రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు.**

**.....జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



**సూర్యాపేట సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీమార్గమే... రాజమార్గం! కావున సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సెప్టెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్- అదాలత్ ను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపుల కు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు. జాతీయ లోక్- అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయండి

**భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా సమితి ఎండి పైమీద..**

**ప్రజావినికిడి,(నాగోల్):**
గురువారం రోజు భారత జాతీయ మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లాలోని సరూర్ నగర్ మండల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద హాజరై ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరుగు వారోత్సవాలు జయప్రదం చేయాలని రైతాంగ సాయుధ పోరాటంలో అనేకమంది మహిళ వీరనారులు ఆరుట్ల కమలాదేవి మల్లు స్వరాజ్యం సంఘం లక్ష్మీబాయి కొండవీటి ఇంద్రమ్మ చిన్నబోయిన కమలమ్మ ధ్యాన,కుమారి అలాగే దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ లాంటి వారు ఇలా అనేకమంది రైతాంగ సాయుధ పోరాటంలో మహిళలు పాత్ర పోషించడం జరిగింది.ఆరుట్ల కమలాదేవి లాంటివాళ్ళు నల్గొండ జిల్లా ఆరు నెలలు వరంగల్ జైల్లో ఆరు నెలలు ఇలా సంవత్సరాలపాటు జైలు జీవితాలు గడిపినారు గురువారం రోజు వాళ్ళ స్ఫూర్తికి అనుగుణంగా మహిళలు అనేక పోరాటాలు




చేయాలని అప్పుడే వాళ్లకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళము అవుతామని ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి భారతరాజు నరసింహ అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ గోపాల్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆరోజు జరిగిన సాయుధ పోరాటంలో అనేకమంది బలిదానాలు అందులో మహిళల పాత్ర కూడా ఉందని వారి,ఆస్ఫూర్తితో మహిళలు పోరాటాలలో ముందుండాలని ప్రస్తుతం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే కార్యక్రమాలలో మహిళలు ముందుండాలని వారికి వారే రక్షించుకునే విధంగా తయారు కావాలని వారి స్ఫూర్తితో మహిళలు చైతన్యవంతులు కావాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ మండలం కార్యదర్శి కమల, సుమలత,ఇంద్ర నూర్జహాన్ జయమ్మ, గౌసియా,రజియా, రాధా తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

**బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్**

**వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు**

హైదరాబాద్: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు-, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు-న్నట్లు- వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

## విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

హైదరాబాద్,: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,** నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ- పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు- కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రహదారిపై మోకాలి లోతు నీరు ప్రవహిస్తోంది. నగర శివారులోని హయత్‌నగర్ నుంచి సిటీ-వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ



నిలిచిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ ఇది గమనించారు. వెంటనే అప్రమత్తమై చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మరోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.

# హైదర్‌గూడ్ ఇఎఫ్ గార్డెన్ స్వాధీనం




హైదరాబాద్: **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్‌ను హిమాయత్‌నగర్ ఎమ్మార్వో సీజ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నడుపుతున్నట్లు- గతంలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీ-వల అది ప్రభుత్వానిదేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసు సెక్యూరిటీ- నడుమ రెవెన్యూ అధికారులు ఫంక్షన్ హాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులతో మజ్లీస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు ?

**సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**
రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో




ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ డజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నానివంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# ట్రంప్ చెలగాటం..భారత్‌కు ఇరకాటం

## అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు


వాషింగ్టన్ **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్ మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా



సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# మంత్రి లోకేశ్ చొరవ

## నేపాల్ నుంచి ప్రత్యేక విమానం



అమరావతి **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,** మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్‌లోని కాఠ్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయల్దేరారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 144 మంది పయనమయ్యారు. కాఠ్‌మాండూ నుంచి ప్రత్యేక విమానం మొదటగా విశాఖపట్నం విమానాశ్రయానికి, ఆ తర్వాత తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనుంది. విశాఖకు 104 మంది, తిరుపతికి 40 మంది రానున్నారు. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది.విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలికేందుకు కూటమి ఎమ్మెల్యేలు, అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారి స్వస్థలాలకు చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు- చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు.

# కన్నడరాని ఆటోవాలాలకు కష్టాలు

## వారు ఇక్కడి నుంచి వెళ్లి పోవాలని ప్రకటనలు

బెంగలూరు, **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,**
ఇటీవల తెలంగాణలో మార్వాడీ గో బ్యాక్ అన్న నినాదాలు వినిపించాయి. బంద్‌లు జరిగాయి. తమ కిరాణా వ్యాపారాలకు వారు అడ్డు వస్తున్నారన్నకారణంగా స్థానిక వ్యాపారులు వ్యతిరేకతను చాటారు. అయితే పరిస్థితి సద్దుమణిగింది. కర్ణాటక ప్రజలకు తమ భాషతో పాటు- తమ సంస్కృతిపై ఉన్న ఎనలేని అభిమానం గురించి మనకు తెలిసిందే. దీనికి తోడు చాలా కాలం నుంచి స్థానిక ప్రజలకు ఉపాధి అనే మరో అంశం కూడా వారి మదిలో అలాగే నాటుకుపోయింది. పెద్ద ఉద్యోగం అయినా లేక చిన్న రోజువారీ పని అయినా తమ నేలపై తమ వారికే దక్కాలనే ఆలోచన చాలా మంది కన్నడిగుల్లో ఉంది. ఈ క్రమంలోనే తాజాగా బెంగళూరులో కొత్త నినాదం ఊపిరి పోసుకుంది. కన్నడ మాట్లాడని ఆటోవాలాలు అంటే వేరే ప్రాంతం నుంచి వచ్చి ఉపాధి పొందుతున్న వారిని టార్గెట్ చేస్తూ ఆటోల వెనుక స్టిక్కర్లు వెలియటంపై దుమారం కొనసాగుతోంది. అనధికారికంగా ఆటోలు నడుపుతున్న హిందీవాలాస్ గో బ్యాక్ అంటూ అందులో ఉంది. పర్మిట్లు-, పోలీస్ వెరిఫికేషన్, డిస్ ప్లే, బ్యాడ్జి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు కూడా ఆటోలు నడుపుతున్నారంటూ అందులో ఉంది. బెంగళూరులోని కేఆర్ పురమ్, మహదేవ్‌పురా ప్రాంతాల్లో దాదాపు ఇలాంటి ఆటోల



సంఖ్య 10 వేలకు పైనే ఉన్నాయని స్టిక్కర్లో ఉంది. సోషల్ మీడియాలో ఇది తెగ వైరల్ అవుతుండటంతో చాలా మంది తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు. ఇలాంటి స్టిక్కర్లు చూడటం బాధగా ఉందని, మరీ ఇంత విద్వేషం పరికిరాదంటూ నమ్మబెంగళూరు అనే అకౌంట్లో పోస్టుపై క్యాప్షన్ పెట్టబడింది. కొందరు యూజర్లు ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు స్థానిక బాషతో పాటు- కల్చర్ నేర్చుకుంటే సరిపోతుందని దీనికోసం ఇలా పోస్టర్లు వేసి మరీ రచ్చ చేయటం సరికాదని అంటున్నారు. మరో వ్యక్తి మాట్లాడుతూ అందరూ సొంత కార్లలో ప్రయాణం వల్ల ట్రాఫిక్ కష్టాలు పెరుగుతున్నాయని, బెంగళూరులో ప్రజలు విచక్ష కోల్పోయి ప్రవర్తిస్తు న్నారన్నారు. జంతువులు కూడా మనుషుల కంటే మంచిగా కలిసి జీవిస్తున్నాయని రాసుకొచ్చారు. మరొకరు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలతో బెంగళూరు ప్రస్తుతం వివాదాలకు అడ్డాగా మారిందటూ పోస్ట్ చేశారు. మరొకరు బెంగళూరు ప్రత్యేక దేశంగా కొందరు ఫీలవుతున్నారని.. ఇతర ప్రాంతాల ప్రజలపై ఇలా విషం కక్కటం సరికాదంటూ పోస్ట్ పెట్టారు. బెంగళూరులో ఆటో డ్రైవర్లు మీటర్లు లేకుండా నడపటం అక్రమం కాదా అంటూ మరొకరు ప్రశ్నించారు. మొత్తంగా ప్రాంతీయవాదం వివిధ రకాల్లో పొచివుంది. దీనిని గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది.

# లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ

## మద్యనిషేధం పేరుతో 30వేల మహిళల తాళ్లు తెంచారు

## కాకాణి అక్రమాలు, భూ దందాలు బయట పెడతా

## విలేకర్ల సమావేశంలో సోమిరెడ్డి హెచ్చరిక

నెల్లూరు **సెప్టెంబర్ 11 ప్రజావినికిడి,** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని



గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ- ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహా బయట పెడుతానని హెచ్చరించారు కాకాణివి అన్ని నిరాధార ఆరోపణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పించుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీలు చేసిన దాంట్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. 204 రోజులు తప్పించుకొని తిరిగి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా చేశాడు. కాకణికి దోపీడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదురుమల్లి, బెజవాడ లాంటి వాళ్లు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని జిల్లాలో చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కాకాణి బెదిరిస్తున్నాడు.. మేము భయపడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదని.. ఆయన బెయిలును రద్దు చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# యూఏఈపై భారత్ భారీ విజయం




ఆసియా కప్ ను తనదైన స్టైల్లో ఇండియా ప్రారంభించింది. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్.. బుధవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో పసికూన, ఆతిథ్య యూఏఈపై 9 వికెట్లతో ఘన విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ భారత బౌలర్ల ధాటికి బెంబేలెత్తిపోయింది. కేవలం 13.1 ఓవర్లలోనే 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలీషన్ షరాఫు (17 బంతుల్లో 22, 3 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కరర్ గా నిలిచాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ((4/7) బంతితో మాయ చేసి అద్భుతం చేశాడు. అనంతరం ఛేజింగ్ ను కేవలం 4.3 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 60 పరుగులు చేసి కంప్లీట్ చేసిన భారత్, 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (16 బంతుల్లో 30, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అభిషేక్ వికెట్ ను జునైద్ సిద్దిఖీ తీశాడు. ఈ ఫలితంలో టోర్నీలో ఇండియా బోణీ కొట్టడంతోపాటు గ్రూప్-ఏలో తొలి విజయాన్ని సాధించింది. తర్వాత మ్యాచ్ లో భాగంగా ఈనెల చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ తో ఆదివారం (14న) తలపడనుంది. చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన భారత్ కు ఓపెనర్లు అభిషేక్ శర్మ , శుభమాన్ గిల్ (20 నాటౌట్) తుఫాన్ అరంభం అందించారు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్ గా మలిచిన అభిషేక్ తన ఉద్దేశాన్ని చాటాడు. ఈ మ్యాచ్ ద్వారా పొట్టి ఫార్మాట్ లో ఓపెనర్ గా ప్రమోషన్ పొందిన గిల్ కూడా చెలరేగాడు. వీరిద్దరూ విధ్వంస సృష్టించడంతో యూఏఈ బౌలర్లకు ఏం చేయాలో అర్థం కాలేదు. తొలి ఓవర్లోనే మరో బౌండరీని అభిషేక్ బాదడంలో పది పరుగులు వచ్చాయి. తర్వాత ఓవర్లో గిల్ కూడా ఒక ఫోర్, సిక్సర్ కొట్టి జోరును ప్రదర్శించాడు. అలా వీరిద్దరూ పరుగులు వేట సాగించడంతో పరుగులు చకాచకా వచ్చాయి. మూడో ఓవర్లలో అభిషేక్ మరోసారి ఒక ఫోర్, సిక్సర్ కొట్టడంలో టార్గెట్ కరుగుతూ వచ్చింది. ఆ తర్వాత స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో అభిషేక్ ఔటవడంతో తొలి వికెట్ కు నమోదైన 48 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది... ఆ తర్వాత కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (7 నాటౌట్) తో కలిసి గిల్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. నిజానికి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈకి శుభారంభమే దక్కింది. కెప్టెన్ కమ్ ఓపెనర్ ముహమ్మద్ వసీమ్ (19) తో కలిసి ఆలీషన్ తొలి వికెట్ కు 26 పరుగులు జోడించి, మంచి స్టార్ట్ ను అందించాడు. అయితే అలీ షన్ ఔటయ్యాక యూఏఈ కుదుపునకు లోనైంది. ఓ ఎండ్ లో వసీమ్ నిలబడినా, వచ్చిన ప్లేయర్ల వచ్చినట్లు వెనుదిరిగారు. ముఖ్యంగా ఒకానొక దశలో 46/2 తో మంచి స్థితిలో నిలిచిన యూఏఈ ఆ తర్వాత అనూహ్యంగా కుప్పకూలింది. కేవలం 11 పరుగుల తేడాతో మిగతా 8 వికెట్లను చేజార్చుకుంది. ముఖ్యంగా కుల్దీప్ స్పిన్ మంత్రానికి ఆతిథ్య జట్టు వద్ద సమాధానం లేకుండాపోయింది. మరో ఎండ్ లో శివమ్ దూబే కూడా మూడు వికెట్లతో రాణించాడు. స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తికి తలో వికెట్ దక్కింది. ఈ ఫార్మాట్ లో భారత్ పై ఒక ప్రత్యర్థి నమోదు చేసిన అత్యల్ప స్కోరు ఇదే కావడం విశేషం.

# సూర్యకుమార్ యాదవ్‌పై నెటిజన్లు ప్రశంసలు

ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిర్ణయాలు, ఆటతీరుపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. శభాష్ సూరీడు%ా% మాట నిలబెట్టుకున్నావ్ అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కొడియాడుతున్నారు. ఈ మ్యాచ్‌లో ప్రధాన ఆకర్షణ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే గత ఏడాది టీమిండియా తరఫున అద్భుత ప్రదర్శన చేసినా, శుభ్‌మన్ గిల్ తిరిగి వైస్ కెప్టెన్‌గా జట్టులో చేరడంతో సంజూ స్థానంపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజూ, పది ఇన్నింగ్స్‌లలో మూడు శతకాలతో తన సత్తా చాటాడు. కానీ గిల్ రాకతో సంజూ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కుతుందా లేదా అన్న ప్రశ్న అభిమానులను కలవరపెట్టింది. మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే లాంటి సీనియర్ ఆటగాళ్లు ఉండగా, ఫినిషర్‌గా జితేష్ శర్మకు మంచి అవకాశాలు ఉన్నాయని నిపుణులు భావించారు. ముఖ్యంగా ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించడం అతనికి అదనపు బలం ఇచ్చింది. దీంతో సంజూ మరోసారి బెంచ్‌కే పరిమితమవుతాడా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి.అయితే మీడియా అడిగిన ప్రశ్నకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టమైన సమాధానం ఇచ్చాడు. సంజూ శాంసన్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతనికి తగిన ప్రాధాన్యం ఇస్తామని తెలిపాడు. అలాగే తుది జట్టు ఎంపికలో న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని హింట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే, యూఏఈతో తొలి మ్యాచ్‌లో సంజూని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ద్వారా సూర్య తన మాట నిలబెట్టుకున్నాడు.దీంతో నెటిజన్లు సూర్యను సోషల్ మీడియాలో ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. కెప్టెన్ కూల్, సంజూపై నమ్మకం చూపిన నిజమైన నాయకుడు అంటూ కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొందరు అభిమానులు, శుభ్‌మన్ గిల్ కోసం సంజూకు అన్యాయం చేయకూడదని సూచిస్తున్నారు. సంజూను ఓపెనర్‌గా కొనసాగిస్తేనే అతని ఆటతీరు మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.






# భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా..?

ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు.గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది.పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం "మ్యాచ్‌ను ఆపకూడదు" అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది.పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు, ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.




# హార్దిక్ పాండ్యాతో పోల్చడాన్ని ఖండించిన శివమ్ దూబే

ఆల్‌రౌండర్ శివమ్ దూబే తాను హార్దిక్ పాండ్యాతో తనను పోల్చుకోవడం సరికాదని చెప్పాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ తనకు అన్నయ్య లాంటివాడని, అతడి నుంచి నిరంతరం నేర్చుకుంటున్నానని తెలిపాడు. బుధవారం, సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈకి వ్యతిరేకంగా జరిగిన ఆసియా కప్ 2025 గ్రూప్ ఎ మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ తర్వాత దూబే మీడియాతో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ కేవలం నాలుగు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. దీంతో భారత జట్టు కేవలం 13.1 ఓవర్లలో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. భారత జట్టు ఇద్దరు మీడియం-పేస్ ఆల్‌రౌండర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంచింది. జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. మిగిలిన బౌలింగ్‌కు శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఉన్నారు. శివమ్ దూబే కేవలం రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దూబే మాట్లాడుతూ, "హార్దిక్ నుండి నేను నేర్చుకుంటూ ఉంటాను. అతను నాకు అన్నయ్య లాంటివాడు. ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో అతని అనుభవం చాలా ఎక్కువ. అతని నుండి నేను ఎంత నేర్చుకోగలిగితే అంత నేర్చుకోవాలని అనుకుంటున్నాను. నేను ఎప్పుడూ నన్ను అతనితో పోల్చుకోవాలనుకోలేదు" అని చెప్పాడు. దూబే, హార్దిక్ ఇద్దరూ పేస్-బౌలింగ్ ఆల్‌రౌండర్లు. అయితే, భారత జట్టు వారిని వేర్వేరు పాత్రల కోసం ఉపయోగిస్తోంది. ఇద్దరూ 2024లో టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఉన్నారు. హార్దిక్ టీమిండియా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో ఒక ముఖ్య ఆటగాడిగా స్థిరపడ్డాడు. కానీ, దూబే ఇంకా తనకి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దూబే ఏడు మ్యాచ్‌లలో బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు తీశాడు. గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి గుర్తు చేసుకుంటూ దూబే.. "కెప్టెన్, కోచ్ నాకు బౌలింగ్ చేస్తానని ముందే చెప్పారు. మాకు నీపై నమ్మకం ఉందని వారు అన్నారు. నా బౌలింగ్ కోచ్ నాకు చాలా విషయాల్లో సహాయం చేశారు. అవకాశం వచ్చినప్పుడు బౌలింగ్ చేసేందుకు నేను రెడీ అవుతున్నాను. ఈ రోజు నా ప్రదర్శన దాని రిజల్ట్" అని అన్నాడు. మోర్కెల్‌తో తన సంభాషణల గురించి దూబే చెబుతూ.. "ఇంగ్లాండ్ సిరీస్‌లో, అతను నాకు కొన్ని ముఖ్యమైన చిట్కాలను అందించాడు. అతను క్రీజ్‌ను ఉపయోగించుకుని, స్టంప్స్‌కు దూరంగా బౌలింగ్ చేయమని చెప్పాడు. అతను నా స్లో బంతులను మెరుగుపరుచుకోవడానికి సలహా ఇచ్చాడు. నేను చాలా కాలం నుండి దానిపై వర్క్ చేస్తున్నాను. అతను నా రన్-అప్‌ను కూడా అడ్జస్ట్ చేయడానికి సహాయం చేశాడు. ఈ మార్పుల వల్ల నేను బాగా బౌలింగ్ చేయగలుగుతున్నాను." అంటూ చెప్పుకొచ్చాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ తెలివిగా దూబేకు బౌలింగ్ అవకాశం ఇచ్చాడు. ఇది రాబోయే కఠినమైన మ్యాచ్‌లకు సిద్ధం కావడానికి భారత్‌కు సహాయపడింది. దూబే ప్రదర్శన జట్టు మేనేజ్‌మెంట్‌కు బౌలింగ్ కాంబినేషన్‌లో మరింత సౌలభ్యం ఇచ్చింది. ఆదివారం (సెప్టెంబర్ 14)న భారత జట్టు తన దాయాది పాకిస్తాన్‌తో దుబాయ్‌లో తలపడనుంది. ఈ హై-ఓక్టేన్ మ్యాచ్‌లో కూడా దూబే తన ఫామ్‌ను కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.




# మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అంపైర్లంతా మగువలే!



మహిళల వన్డే ప్రపంచకప్ 2025 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి మహిళలతో కూడిన పూర్తి స్థాయి అంపైర్ ప్యానెల్, మ్యాచ్ అఫిషియన్స్ జాబితాను ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరిగే ఈ టోర్నీలో షాండర్ ఫ్రిట్జ్, ట్రూడీ ఆండర్సన్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు. ఎంతో అనుభవం కలిగిన క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌లు 14 మంది సభ్యులతో కూడిన అంపైర్స్ ప్యానెల్‌లో ఉన్నారు. గత రెండు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లు, 2022లో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పూర్తిగా మహిళా అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికి 13 ఏళ్ల మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో మాత్రం ఇదే తొలిసారి. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రశంసించాడు. ఈ నిర్ణయం మహిళల క్రికెట్‌ను మరింత ప్రోత్సహిస్తుందని, మరింత మంది మహిళలు ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంటారని చెప్పారు. 'మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఓ సంచన నిర్ణయం. ఇది మహిళల క్రికెట్ మరింత అభివృద్ధి చెందేలా చేస్తుంది. పూర్తిగా మహిళా మ్యాచ్ అధికారుల ప్యానెల్‌ను ప్రకటించడం ఓ రికార్డ్ మాత్రమే కాదు. క్రికెట్‌లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఐసీసీ చేస్తున్న కృషికి ప్రతిబింబం ఇది.'అని జై షా తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే 8 జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంక మధ్య సెప్టెంబర్ 30న గౌహతి వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. అంపైర్లు: లారెన్ ఏజెన్‌బాగ్, కాండస్ లా బోర్డే, కిమ్ కాటన్, సారా దంబనేవానా, షాతిరా జాకిర్ జెసీ, కెర్రిన్ క్లాస్టే, జననీ ఎన్, నిమలి పెరీరా, క్లైర్ పోలోసాక్, వ్రిందా రాఠీ, స్యూ రెడ్‌ఫెర్న్, ఎలోయిస్ షెరిడాన్, గాయత్రి వేణుగోపాలన్, జాక్వెలిన్ విలియమ్స్ మ్యాచ్ రిఫరీలు: ట్రూడీ ఆండర్సన్, షాండ్రే ఫ్రిట్జ్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా






# 'తెలుసు కదా' టీజర్..

## తన మార్క్ డైలాగులతో అదరగొట్టిన సిద్దు!

యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న కొత్త చిత్రం 'తెలుసు కదా'. అక్టోబర్‌లో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తాజాగా సినిమా టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఈ టీజర్‌లో సిద్దు మరోసారి తనదైన శైలి డైలాగ్ డెలివరీతో, ఎనర్జీతో ఆకట్టుకున్నారు.టీజర్ విడుదల చేయడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండటం విశేషం.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో సిద్దు సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. 'కేజీఎఫ్' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీనిధి శెట్టి, మరో ప్రముఖ నటి రాశి ఖన్నా కథానాయికలుగా కనిపించనున్నారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ఎవరో వచ్చి నా స్థానం లాక్కుంటారని భయపడ్డా : సమంత



ఒకప్పుడు వరుస సినిమాలు, బ్లాక్‌బస్టర్ హిట్లు, టాప్ జాబితాలో స్థానం... వీటినే విజయానికి కొలమానంగా భావించానని అగ్ర కథానాయిక సమంత అన్నారు. తన స్థానాన్ని ఇంకెవరైనా భర్తీ చేస్తారేమోనన్న భయంతో, తన ఆత్మగౌరవాన్ని పూర్తిగా నంబర్లతోనే ముడిపెట్టి చూశానని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్మాతగా 'మా బంగారు తల్లి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్, వ్యక్తిగత ఆలోచనలపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.గతంలో తన ఆలోచనా విధానం గురించి వివరిస్తూ, "గ్యాప్ లేకుండా సినిమాలు చేయడమే సక్సెస్ అని బలంగా నమ్మేదాన్ని. ఏడాదికి ఐదు సినిమాలు విడుదలైన రోజులు కూడా ఉన్నాయి. దాన్నే పెద్ద విజయంగా భావించి అపోహ పడ్డాను. ఎప్పుడూ టాప్ 10 నటీనటుల జాబితాలో ఉండాలని, భారీ బ్లాక్‌బస్టర్లు అందుకోవాలని లెక్కలు వేసుకునేదాన్ని" అని సమంత గుర్తుచేసుకున్నారు.అయితే, ఇప్పుడు తన ఆలోచనల్లో పూర్తి మార్పు వచ్చిందని సమంత స్పష్టం చేశారు. "గత రెండేళ్లుగా నేను సినిమాలు చేయలేదు. టాప్ 10 జాబితాలో కూడా లేను. నా దగ్గర రూ. 1,000 కోట్ల సినిమాలు లేకపోయినా, ఉన్నంతలో చాలా సంతోషంగా జీవిస్తున్నాను. ఒకప్పుడు నా స్థానాన్ని ఎవరైనా భర్తీ చేస్తారేమోనని నిరంతరం భయపడేదాన్ని. నా ఆత్మగౌరవం మొత్తం ఆ నంబర్ల మీదే ఆధారపడి ఉందని అనుకునేదాన్ని. కానీ ఇప్పుడు ఆ ఆలోచనా ధోరణి నుంచి పూర్తిగా బయటకు వచ్చేశాను" అని ఆమె తెలిపారు.ప్రస్తుతం నటనకు కొంత విరామం ఇచ్చిన సమంత, నిర్మాతగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. త్వరలోనే ఆమె నిర్మించిన 'మా బంగారు తల్లి' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు

# పేరు మార్చుకున్న లిటిల్ హార్ట్స్ బ్యూటీ..



గాయనిగా కెరియర్ మొదలుపెట్టి అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా మారిన శివాని నాగారం గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా వచ్చిన 'లిటిల్ హార్ట్స్' సినిమాతోనే వెలుగులోకి వచ్చిన ఈమె ఈ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ భారీగా పెరిగిపోయారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఒక్క సినిమా విజయం సాధించడంతో ఈమె పేరు మార్చుకున్నట్లు సమాచారం. మరి శివాని నాగారం పెట్టుకున్న కొత్త పేరు ఏంటి ? ఎందుకు తన పేరును మార్చుకుంది? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. సాధారణంగా ఏ రంగంలో అయినా సరే వ్యక్తులు అదృష్టం కోసం తమ పేర్లను మార్చుకోవడం లేదా తమ పేరులోని అక్షరాలను మార్చుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే లిటిల్ హార్ట్స్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శివాని కూడా తన పేరును మార్చుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. దీంతో ఈ విషయం కాస్త ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్ గా మారిపోయింది. అసలు విషయంలోకి వెళ్తే.. సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మ.. లిటిల్ హార్ట్స్ తో సంచలన విజయం అందుకుంది. కేవలం రూ.2కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ.20 కోట్లకు పైగా వసూలు చేసింది. థియేటర్లలోకి వచ్చి వారం కూడా కాలేదు అప్పుడే సంచలనం సృష్టిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మౌళి సరసన హీరోయిన్ గా శివానీ కాత్యాయని ఆకుల పాత్ర పోషించి.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో అందర్నీ అలరించడమే కాకుండా ఈమె పోషించిన ఈ పాత్ర కూడా ఈమెకు మంచి పేరు తీసుకు వచ్చింది. పైగా ఈ సినిమాలో ఈమె పేరు మీద ఉన్న రెండు పాటలు కూడా భారీ ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్నాయి. దీంతో ఈ పాత్ర ఈమె పై శాశ్వత ముద్ర వేసిందని చెప్పవచ్చు. అందుకే కాత్యాయని పాత్రకు వచ్చిన స్పందనను చూసి శివాని తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన ఇంస్టాగ్రామ్ హ్యాండిల్ ను శివాని నుండి కాత్యాయని ఆకులగా మార్చుకుంది. ప్రస్తుతం ఈ పేరు తనకు ఇష్టమైన పేరుగా మారిపోయింది అని..ఈ పాత్ర పై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపింది. ఇలా అభిమానుల ఆదరణను చూసి తన పేరును మార్చుకోవడంతో అభిమానులు కూడా ఈమె నిర్ణయం పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి అయితే శివాని ఇప్పుడు తన పేరును మార్చుకొని కాత్యాయని ఆకుల గా మారిపోయింది మొత్తానికైతే ఒక్క సినిమా విజయంతో ఆ సినిమాలోని పాత్రని ఇప్పుడు తన పేరుగా మార్చుకున్న ఈమెకు మునుముందు ఎలాంటి అవకాశాలు లభిస్తాయో చూడాలి.

# తెరపై అద్భుతాలు చేసే 'మిరాయ్'




ఈ మధ్య కాలంలో ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించడమనేది ఒక ప్రధానమైన టాస్క్ గా మారింది. థియేటర్స్ కి ఆడియన్స్ రావాలంటే .. రావాలని వాళ్లకి అనిపించాలంటే, ఆ సినిమాలో కొత్తగా ఏదో విషయం ఉండాలి. ఈ సినిమాను థియేటర్ లో చూస్తేనే బాగుంటుందనే నమ్మకం కలగాలి. అద్భుతమైన విజువల్స్ తెరపై పండుగ చేస్తాయని అనిపించాలి. అప్పుడే థియేటర్స్ కి జనాలు వస్తున్నారు. అలాంటి ఒక బలమైన నమ్మకాన్ని కలిగించిన సినిమాగా 'మిరాయ్' కనిపిస్తోంది. 'మిరాయ్' .. అర్థమేదైనా సౌండింగ్ తో ఈ టైటిల్ కనెక్ట్ అయింది. పోస్టర్లు .. ట్రైలర్ మరింత బజ్ ను క్రియేట్ చేస్తూ వెళ్లాయి. 'హనుమాన్' సినిమాతో తేజ సజ్జ సంపాదించుకున్న క్రేజ్ .. విశ్వప్రసాద్ వంటి నిర్మాత ఈ సినిమాను నిర్మించడం .. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రిలీజ్ చేస్తుండటం .. సోషియో ఫాంటసీని టచ్ చేయడం .. విజువల్స్ పరంగా అద్భుతాలు చేయనుండటం .. ఈ సినిమాపై అంచనాలు పెంచుతూ వెళ్లాయి. ఇక మంచు మనోజ్ విలనిజం అదనపు బలంగా మారనుంది. రేపే ఈ సినిమా థియటర్లలో దిగనుంది. ఈ కథపై నిర్మాత విశ్వప్రసాద్ బలమైన నమ్మకంతో ఉన్నారు. ఎందుకంటే క్రితం ఏడాది తాను నిర్మించిన మూడు సినిమాలు భారీ నష్టాలను తెచ్చిపెట్టాయని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయినా ఆయన వెనకడుగు వేయకుండా చేసిన సాహసం ఇది. ఆయన లాంటి ఒక నిర్మాత ఇండస్ట్రీకి చాలా అవసరమనే అభిప్రాయాలు వినిపించాయి. మరి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ సినిమా, ఆయనను నష్టాల భారీ నుంచి బయటపడేస్తుందేమో చూడాలి.

# చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ... ఉబ్బితబ్బిబ్బవుతున్న పొలాకి విజయ్



మెగాస్టార్ చిరంజీవి స్టెప్పులకు దర్శకత్వం వహించడం ప్రతీ డ్యాన్స్ మాస్టర్‌కు ఒక చిరకాల స్వప్నం. అలాంటి అరుదైన గౌరవాన్ని యువ కొరియోగ్రాఫర్ పొలాకి విజయ్ దక్కించుకున్నారు. ఆయన తన ఆరాధ్య నటుడైన చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పటి నుంచి తాను ఎవరినైతే చూసి స్ఫూర్తి పొందానో, అలాంటి వ్యక్తికే డ్యాన్స్ కంపోజ్ చేయడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానని సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు.ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు' అనే చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నయనతార కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం ఓ కీలకమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు నృత్యరీతులు సమకూర్చే బాధ్యతను పొలాకి విజయ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా విజయ్ తన ఎక్స్ ఖాతాలో ఓ భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు."చిన్నప్పటి కల ఇది. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో, ఎవరి స్టెప్పులతో డ్యాన్స్‌పై ఇష్టం పెంచుకున్నానో, ఎవరిని చూసి ఇండస్ట్రీకి రావాలని బలంగా అనుకున్నానో, అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన మెగాస్టార్ చిరంజీవి గారికి కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన పెద్ద బహుమతి. 2025 నా జీవితంలో మరిచిపోలేని సంవత్సరం అవుతుంది," అని విజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన చిరకాల స్వప్నం నెరవేరడానికి కారణమైన దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నిర్మాతలు సుస్మిత, సాహు గార్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారీ రేటుకి 'అఖండ 2' ఓటీటీ రైట్స్



నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రాబోతున్న 'అఖండ 2' చిత్రం విడుదల కాకముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమా డిజిటల్ ప్రసార హక్కులను ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కైవసం చేసుకున్నట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ డీల్ విలువ రూ. 80 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం. బాలకృష్ణ కెరీర్‌లోనే ఒక సినిమాకు ఓటీటీ రూపంలో ఇంత భారీ మొత్తం రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.గతంలో వచ్చిన 'అఖండ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఆ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న 'అఖండ 2'పై ప్రేక్షకులు, వ్యాపార వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకునే నెట్‌ఫ్లిక్స్ ఇంత పెద్ద మొత్తానికి హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ డీల్ విషయం ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.మరోవైపు, ఈ చిత్రాన్ని ముందుగా దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే, అదే రోజున పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఓజీ' కూడా విడుదల కానుండటంతో, బాక్సాఫీస్ వద్ద పోటీని నివారించేందుకు 'అఖండ 2' విడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.'సింహా', 'లెజెండ్', 'అఖండ' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత బాలయ్య–బోయపాటి కలయికలో వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ అచంట, గోపీచంద్ అచంట నిర్మిస్తున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నందమూరి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్, సంయుక్తా మీనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది. ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613